సాక్షి శ్రీకాకుళం

గురువారం । 18 । జనవరి । 2024



పాఠశాలలో ఫర్నిచర్ దగ్ధం

టెక్కలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం అగ్ని ప్రమాదం జరిగింది. ఓ గదిలో ఫర్నిచర్ దగ్ధమైంది.

-10లో



పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు

ఈ నెల 25 నాటికి జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ ఎం.నవీన్ అధికారులను ఆదేశించారు.

-10లో

నేడు రోల్ అబ్జర్వర్ రాక

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఓటర్ల జాబితా జిల్లా ప్రత్యేక పరిశీలకుడు(రోల్ అబ్జర్వర్) జె.శ్యామలరావు గురువారం జిల్లాకు రానున్నారని ఇన్‌చార్జి కలెక్టర్ ఎం.నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ నెల 22న వెలువడనున్న తుది ఓటర్ల జాబితాపై చర్చిస్తారని తెలిపారు.

న్యూస్‌రీల్

సంక్రాంతి సెలవులు పొడిగింపు

శ్రీకాకుళం న్యూకాలనీ: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని యాజమాన్యాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, హాస్టల్ కమ్ పాఠశాలలకు సంక్రాంతి సెలవు దినాలను మరో రెండు రోజులు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వరరావు బుధవారం తెలిపారు. వాస్తవానికి ఈ నెల 19వ తేదీన పునఃప్రారంభం కావాల్సి ఉండగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు విజ్ఞప్తి మేరకు ఈ నెల 19, 20 తేదీలను సెలవుగా ప్రకటించిందని, ఆదివారం సాధారణ సెలవుదినం కావడంతో ఈ నెల 22న పాఠశాలలు తిరిగి తెరుకోనున్నాయని పేర్కొన్నారు. కాగా, జూనియర్ కళాశాలలకు సెలవుల పొడిగింపు విషయమై తమకు ఎలాంటి ఉత్తర్వులు రాలేదని డీవీఈవో కోట ప్రకాశరావు స్పష్టం చేశారు. దీంతో అన్ని యాజమాన్యాల జూనియర్ కళాశాలలు ఈ నెల 18న తిరిగి తెరుచుకోనున్నాయి. డిగ్రీ కాలేజీలు గురువారం పునఃప్రారంభం కానున్నాయి.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తరలిరండి



విక్టర్ ప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ నవీన్

శ్రీకాకుళం పాతబస్టాండ్: విజయవాడలో జరగనున్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలంతా తరలిరావాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు సంబంధించి బుధవారం శ్రీకాకుళం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. విజయవాడలోని స్వరాజ్ మైదానంలో 206 అడుగుల పొడవైన అంబేడ్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 19న ఆవిష్కరించనున్నారని చెప్పారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ మహత్తర కార్యక్రమానికి లక్షలాదిగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విశ్వమోహన్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, ప్రిన్సిపాల్స్ దేవేందర్‌రావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు విక్టర్ ప్రసాద్‌ను జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎం.నవీన్ ఆర్‌అండ్‌బీ వసతి గృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

అసోం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కోటపాడు వాసి



కోత రవి

సంతబొమ్మాళి: మండలంలోని కోటపాడు గ్రామానికి చెందిన ఐఏఎస్ అధికారి కోత రవి అసోం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఈ మేరకు అక్కడి ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి పబన్‌కుమార్ బోర్తకూర్ పదవీకాలం త్వరలో ముగియనున్నందున రవి నియామకం జరిగిందని ఆయన సోదరుడు, జిల్లా కిసాన్ సంఘ అధ్యక్షుడు కోత మధుసూదనరావు స్థానిక విలేకరులకు తెలిపారు.

వీసీకి వీడ్కోలు



వీసీ దంపతులను సన్మానిస్తున్న వర్సిటీ సిబ్బంది

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్‌గా మూడేళ్ల టెర్మ్ పూర్తి చేసుకుని రిలీవైన నిమ్మ వెంకటరావు, విజయలక్ష్మి దంపతులను బుధవారం వర్సిటీలో బోధన, బోధనేతర సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ల పదవీకాలం సంతృప్తినిచ్చిందని చెప్పారు. ప్రభుత్వ సహకారంతో వర్సిటీని ప్రగతి పథంలో నడిపించినట్లు తెలిపారు. కరోనా సమయంలోనూ అకడమిక్ సమస్యలు సమర్థంగా ఎదుర్కొన్నామని గుర్తు చేశారు. నాక్ గుర్తింపు సాధించటం, మౌలిక వసతులు కల్పన, కొత్తకోర్సుల ప్రారంభం వంటి చర్యలు సంతృప్తినిచ్చాయని పేర్కొన్నారు. ఉన్నత విద్య బలోపేతానికి కృషి చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య, సీడీసీ డీన్ ప్రొఫెసర్ పి.సుజాత, ప్రిన్సిపాళ్లు డాక్టర్ ఎస్.ఉదయ్‌భాస్కర్, డాక్టర్ చింతాడ రాజశేఖరరావు, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు బగాది రామ్మోహన్‌రావు, విజయనగరం జేఎన్‌టీయూ పాలక మండలి సభ్యులు బి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

● విరామం



సంక్రాంతికి పల్లెల్లో ప్రతి ఇంటా సందడి చేసిన డూడూ బసవన్నలు(గంగిరెద్దు) అలసిపోయాయి. మెళియాపుట్టి మండలం మర్రిపాడు–కె గ్రామంలో ఓ వ్యక్తి గంగిరెద్దును స్వగ్రామానికి తీసుకెళ్తుండగా పలువురు చిన్నారులు బై బై బసవన్నా అంటుండగా 'సాక్షి' క్లిక్‌మనిపించింది. – మెళియాపుట్టి

● వినూత్నం



ఒడిశా రాష్ట్రం చిలకా సరస్సు సమీపంలో నేవీ సెంటర్ నుంచి విశాఖపట్నం నేవీ సెంటర్‌కు యుద్ధ విమానాన్ని తీసుకెళ్తున్న ఓ లారీ పలాస మండలం లక్ష్మీపురం టోల్ ప్లాజా వద్ద బుధవారం కాసేపు ఆగడంతో ప్రయాణికులు ఆశ్చర్యపోయారు. గాల్లో ఎగరాల్సిన విమానం రోడ్డుపైకి వచ్చిందంటూ ఆసక్తిగా తిలకించారు. – కాశీబుగ్గ

● విశేషం

ముక్కనుమ నాడు ఆడపిల్లలకు చెవులు కుట్టించడం ఆనవాయితీ. తాతయ్య ఇంటికి వచ్చిన రెండేళ్లు నిండిన మనవరాళ్లకు ముక్కు, చెవులు కుట్టిస్తూ ఆభరణాలు అలంకరిస్తుంటారు. ఈ క్రమంలో బుధవారం పలాస, కాశీబుగ్గ, మందస, హరిపురం, పూండి తదితర ప్రాంతాల్లోని బంగారు దుకాణాల వద్ద చిన్నారులతో సందడి వాతావరణం కనిపించింది. – కాశీబుగ్గ



సిక్కోలుకు మరో ఆరోగ్య వరం




టెక్కలిలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి

- టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో క్యాన్సర్ నిర్ధారణ విభాగం
- వ్యాధి నివారణకు సలహాలు, సూచనలు
- ఉచితంగా 19 రకాల మందులు పంపిణీ
- ఇప్పటికే ఇద్దరు వైద్యులు, ఆరుగురు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ
- అతి త్వరలో అందుబాటులోకి రానున్న కీమోథెరపీ సేవలు

టెక్కలి:

ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనేక పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. ప్రభుత్వ, కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అనేక రకాల ఖరీదైన వైద్య సేవలను ఉచితంగా అందజేస్తూ పేదల పాలిట ఆపద్బాంధవునిగా నిలుస్తున్నారు. ఇప్పటికే ఎన్నో దశాబ్దాలుగా పెనుభూతంగా వెంటాడుతున్న కిడ్నీ మహమ్మారి సమస్యకు కిడ్నీ రీసెర్చ్ సెంటర్, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ద్వారా శాశ్వత పరిష్కారం చూపారు. తాజాగా టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో క్యాన్సర్ నిర్ధారణ విభాగం ఏర్పాటు చేసి క్యాన్సర్ బాధితులకు అండగా నిలిచారు. అన్ని రకాల క్యాన్సర్లకు ఇక్కడే వైద్య పరీక్షలు నిర్వహించి ప్రభుత్వం అందజేయనున్న సుమారు 19 రకాల మందులతో పాటు కీమోథెరపీ వైద్యాన్ని ఉచితంగా అందజేయనున్నారు. దీని కోసం ఆసుపత్రిలో ఇటీవల ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా ఇద్దరు వైద్యులు, ఆరుగురు సిబ్బందిని అగనంపూడి హోమీ బాబా అటమిక్ క్యాన్సర్ రీసెర్చ్ ఆస్పత్రికి పంపించి రెండు వారాల పాటు ప్రత్యేక శిక్షణ కూడా ఇప్పించారు.



క్షేత్రస్థాయిలో కట్టడి..


ఇటీవల దేశ వ్యాప్తంగా వివిధ రకాల క్యాన్సర్ కేసులు విస్తరిస్తున్నాయి. దీంతో అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం క్యాన్సర్ నివారణకు కట్టడి చర్యలు చేపడుతోంది. ఇప్పటి వరకు జిల్లా కేంద్రంలోని రిమ్స్, విశాఖ కేజీహెచ్‌లో ఉన్న క్యాన్సర్ నిర్ధారణ, మందులు పంపిణీ కార్యక్రమాలకు టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని కూడా ఎంపిక చేసింది.



క్యాన్సర్ నిర్ధారణ చికిత్స విభాగాన్ని చూపుతున్న సూపరింటెండెంట్ సూర్యారావు

యాప్ ద్వారా సలహాలు..

- క్యాన్సర్ లక్షణాలతో ఆస్పత్రికి వచ్చిన వారికి ఇక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారు.
- కొన్ని సందర్భాల్లో లక్షణాలు అంతుచిక్కనపుడు వివరాలను ప్రత్యేకంగా రూపకల్పన చేసిన 'నవ్య' యాప్ ద్వారా విశాఖ కేజీహెచ్‌లోని స్పోకెన్ హబ్ సెంటర్‌కు పంపిస్తారు.
- అక్కడ సీనియర్ వైద్య నిపుణుల సలహా మేరకు రోగులకు వైద్యం అందజేస్తారు.
- ఇక్కడ సాధ్యం కాని చికిత్స కోసం ఆయా రోగులను విశాఖ కేజీహెచ్, అగనంపూడి హోమీ బాబా అటమిక్ క్యాన్సర్ రీసెర్చ్ ఆసుపత్రికి రిఫర్ చేస్తారు.
- అక్కడ చికిత్స అనంతరం మళ్లీ టెక్కలి ఆస్పత్రిలో రోగులకు మందులు పంపిణీ, ఇతర చికిత్సలను అందజేసేలా ఈ విభాగాన్ని ఏర్పాటు చేశారు.
- మరి కొద్ది రోజుల్లో జాతీయ క్యాన్సర్ నియంత్రణ కమిటీ బృందం ఆసుపత్రిని సందర్శించి తదుపరి వైద్య సేవలను కొనసాగించే విధంగా రంగం సిద్ధం చేశారు.



టెక్కలిలోనే నిర్ధారణ..



క్యాన్సర్‌ను ప్రాథమికంగా నియంత్రించే క్రమంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ నిర్ధారణ విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఇక్కడ ఏ విధమైన వైద్యం అందజేయాలి అనే విషయమై రెండు వారాల పాటు శిక్షణ ఇచ్చారు. కీమోథెరపీ తో పాటు 19 రకాల మందులు అందజేస్తారు. ఈ ప్రాంతం వారికి ఉచితంగా ఖరీదైన వైద్యం అందనుంది.

– శిగిలిపల్లి విజయకుమార్, క్యాన్సర్ చికిత్సలో శిక్షణ పొందిన ప్రభుత్వ వైద్యుడు, టెక్కలి

త్వరలో కమిటీ పరిశీలన..



టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ నిర్ధారణ, మందుల పంపిణీ విభాగాన్ని కమిటీ త్వరలో పరిశీలన చేయనుంది. క్యాన్సర్ నిర్ధారణ, మందులు పంపిణీతో పాటు వైద్య పరీక్షలకు సంబంధించి మాతో పాటు నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్టుకు శిక్షణ ఇచ్చారు. ఇప్పటికే విభాగాన్ని కేటాయించారు. అతి త్వరలోనే ఈ విభాగం అందుబాటులోకి రానుంది.

– తాడేల హేమంత్‌కుమార్, క్యాన్సర్ చికిత్సలో శిక్షణ పొందిన ప్రభుత్వ వైద్యుడు, టెక్కలి

శ్రీరాంపాడు యాత్రకు వచ్చిన జనసందోహం



భక్తజన జాతర

- శ్రీరాంపాడు యాత్రకు పోటెత్తిన భక్తులు
- కోలాహలంగా కంబకాయ యాత్ర
- మూడో రోజూ కిటకిటలాడిన సంగమయ్య కొండ


నరసన్నపేట: సంక్రాంతి పండగ సందర్భంగా పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న యాత్రలు జన జాతరను తలపిస్తున్నాయి. నరసన్నపేట మండలం రెడ్డికిపేట–అంపలాం మధ్య బసివలస రోడ్డుకు ఆనుకొని మల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన యాత్రకు జనం పోటెత్తారు. వేలాది మంది తరలివచ్చి స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గత వందేళ్లుగా ముక్కనుమ నాడు శివాలయం వద్ద జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.పక్కాగా ఏర్పాట్లు చేయడంతో ఎటువంటి వివాదాలు లేకుండా యాత్ర ముగిసిందని గొట్టిపల్లి, దూకులపాడు సర్పంచ్ అవ్వ రవీంద్ర రెడ్డి, అల్లు అశిరినాయుడు, కమిటీ ప్రతినిధులు శిమ్మ లక్ష్మణరావు, కోరెడ్డి నాగరాజు తెలిపారు.

కంబకాయలో..

కంబకాయ గ్రామంలో స్వయంబేశ్వరా ఆలయం 74 వార్షికోత్సవం సందర్భంగా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. యాత్ర ప్రశాంతంగా జరిగిందని సర్పంచ్ పాగోటి కుసుమ కుమారి తెలిపారు. మండల పరిధిలోని చెన్నాపురంలో యాత్ర ఘనంగా జరిగింది.

సంగమయ్య ఆలయం వద్ద..

ఆమదాలవలస రూరల్: మండలంలోని గాజుల కొల్లివలస సమీపంలో సంగమేశ్వర ఆలయం వద్ద మూడో రోజు బుధవారం కూడా యాత్రకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ముక్కనుమ కావడంతో స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భారీగా జనం తరలివచ్చారు. కొండపై ఉన్న సంగమయ్యకు కొబ్బరికాయలు, అరటిపళ్లతో పూజలు చేసి కొండ దిగువ ప్రాంతంలో నిర్వహించిన జాతరలో పాల్గొన్నారు. కొండ ప్రాంతమంతా జనంతో కిక్కిరిసిపోయింది. చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది.



సంగమేశ్వర జాతరలో పాల్గొన్న భక్తులు

25న అండర్–12 క్రికెట్ జట్టు ఎంపికలు

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లాస్థాయి అండర్–12 బాలుర క్రికెట్ జట్టు ఎంపికలు ఈ నెల 25వ తేదీకి వాయిదాపడ్డాయి. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానం వేదికగా వాస్తవానికి ఈ ఎంపికలు ఈ నెల 21న జరగాల్సి ఉంది. అయితే సంక్రాంతి సెలవుల నేపథ్యంలో క్రీడాకారుల రాకపోకల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వాయిదా వేసినట్టు జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు శాస్త్రి, హసన్‌రాజా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు గమనించాలని కోరారు. అదే విధంగా, జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 21న జరగాల్సిన జిల్లాస్థాయి అంపైర్లు, స్కోరర్లు ఎంపిక పరీక్షలు సైతం ఈ నెల 25నే జరగనున్నాయని పేర్కొన్నారు.

ఫిబ్రవరి 18న కమ్మ సిగడాం జాతర

రణస్థలం: ఉత్తరాంధ్ర ఇలవేల్పు కమ్మసిగడాం మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవం ఫిబ్రవరి 18 నుంచి 20వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నడుకుది టి ఈశ్వరరావు తెలిపారు. జాతర ఏర్పాట్లపై కమ్మసిగడాంలోని కమ్మవారి కల్యాణ మండపంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లు, భక్తుల క్యూలైన్లు, మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెలిచేటి రామకృష్ణ, వి.రాజారవిచంద్ర, వి.తేజ, వి.రాజశేఖర్, రాయుడు, మన్నె లక్ష్మీప్రసాద్, వెలిచేటి మురళీ, సీహెచ్ వి.రాజేష్, మన్నె కృష్ణానందం, మౌళి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఏయూ వైస్ చాన్స్‌లర్‌గా కె.ఆర్.రజని



ప్రొఫెసర్ కె.ఆర్.రజని

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం నూతన వైస్ చాన్సలర్‌గా విశ్రాంత ఆంధ్రా విశ్వవిద్యాలయం (విశాఖపట్నం) ఫిలాసఫీ ప్రొఫెసర్ కె.ఆర్.రజనిని నియమిస్తూ రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయాల చాన్సలర్ ఎస్.అబ్దుల్ నాజర్ బుధవారం నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామలరావు ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం వీసీగా పనిచేస్తున్న ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు మూడేళ్ల టెర్మ్ బుధవారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో కొత్త వైస్ చాన్సలర్ నియామకం చేపట్టారు. రజని మూడేళ్ల పాటు వీసీగా కొనసాగనున్నారు. ఈమె సీనియర్ ప్రొఫెసర్‌గా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ సీనియర్ ఫెలోగా పలు బాధ్యతలు నిర్వర్తించారు. విజయనగరం జేఎన్‌టీయూ పాలక మండలి సభ్యురాలిగా కొనసాగుతున్నారు. ఆంధ్రా విశ్వవిద్యాలయంలో ఉన్నత చదువులు 1994లో అక్కడే అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమితులై అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఉత్తమ విశ్వవిద్యాలయ ఉపాధ్యాయినిగా గుర్తింపు ఉంది. 2014లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించారు. ఆంధ్రా విశ్వవిద్యాలయంలో పలు హోదాల్లో పనిచేశారు. 2019 నవంబర్‌లో ప్రొఫెసర్‌గా రిటైరయ్యారు.

అంబేడ్కర్ వర్సిటీకి మొట్టమొదటి మహిళా వీసీ..

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం 2008లో ఏర్పడగా, ఇప్పటి వరకు నలుగురు రెగ్యులర్ వీసీలు పనిచేశారు. ప్రొఫెసర్ ఎస్వీ సుధాకర్, ప్రొఫెసర్ హనుమంతు లజపతిరాయ్, ప్రొఫెసర్ కూన రామ్‌జీ, ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు వీసీలుగా వ్యవహరించారు. మొదటి మహిళా వీసీగా కె.ఆర్.రజని బాధ్యతలు స్వీకరించనున్నారు. త్వరలోనే కొత్త వీసీ బాధ్యతలు చేపడతారని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య తెలిపారు.

● ఆర్టీసీకి 'పండగ'

సంక్రాంతి పండగకని స్వగ్రామాలకు వచ్చిన వారంతా తిరుగు ప్రయాణమవుతున్నారు. పండగ సందడి ముగియడంతో కుటుంబ సభ్యులను, ఆత్మీయులను, స్నేహితులను, బంధువులను వీడి పట్టణాలకు తిరిగి చేరుకుంటున్నారు. ఈ క్రమంలో జిల్లాకేంద్రంలోని ఏపీఎస్ఆర్టీసీ కాంప్లెక్సు బుధవారం సాయంత్రం ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. ఒక్కసారిగా పెరిగిన రద్దీతో రెండు డిపోల మేనేజర్లు అప్పటికప్పుడు స్పెషల్ బస్సులను ఏర్పాటు చేశారు. – శ్రీకాకుళం క్రైమ్



పసిపాపతో బస్సు కోసం వేచి చూస్తూ..



నాన్‌స్టాప్ కౌంటర్ వద్ద ప్రయాణికుల రద్దీ

పోలీసుల వలలో విదేశీపక్షుల వేటగాళ్లు!

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 7వ వార్డు పరిధిలోని చినబాడాం, అంతరకుడ్డ గ్రామాల మధ్య చెరువులో విదేశీపక్షులను వేటాడుతున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రతిరోజు వేకువజామున చేపలమడుగు వద్ద వలలు వేసి వేటాడుతున్న తీరును చినబాడాంకు చెందిన న్యాయవాది కోత రజినీకాంత్ గమనించి పక్షులను వేటాడవద్దని నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. అయినా వినకపోవడంతో కాశీబుగ్గ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వల, గేలాలు, ఇతర వేట వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. బెండి గేటు వంతెన వద్ద జీవిస్తున్న గొర్లె శాంతారావుతో పాటు మరో యువకుడిని అదుపులోకి తీసుకుని కాశీబుగ్గ పోలీసుస్టేషన్‌కు తరలించారు.

25 నాటికి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి

శ్రీకాకుళం పాతబస్టాండ్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 25 నాటికి జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు, ఏర్పాట్లు పూర్తి చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ ఎం.నవీన్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2357 పోలింగ్ కేంద్రాలకు గాను 711 కేంద్రాలలో ఇంకా సంతృప్తికర స్థాయిలో ఏర్పాట్లు లేవని గుర్తించామని చెప్పారు. ఫర్నిచర్, మంచినీరు, మరుగుదొడ్లు, దివ్యాంగుల ర్యాంపులు తదితర లోటుపాట్లను సరిదిద్దాల్సి ఉందన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని, నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో డీఆర్‌ఓ ఎం.గణపతిరావు, ఐసీడీఎస్ పీడీ బి.శాంతిశ్రీ, సర్వశిక్ష ప్రాజెక్ట్ ఆఫీసర్ రోణంకి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్.ఓ.సి.నెం. 102654/2019/ఎ2, తేది: 12.01.2024

శ్రీకాకుళం నగరపాలక సంస్థ - శ్రీకాకుళం

బహిరంగ వేలం ప్రకటన

శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో మార్కెట్ మరియు రోడ్ మార్జిన్స్‌లలో 2024-2025 ఆర్థిక సంవత్సరమునకు గానూ, ఆశీలు వసూళ్ళు చేసుకొను హక్కు కొరకు మరియు కభేళా మొదలగు గుత్తలకు మరియు ఖాళీ షాప్ రూములకు వాటికి ఎదురుగా చూపబడిన కాలములకు లీజుకు ఇచ్చు విషయములో నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో కమిషనర్ వారిచే గాని లేదా వారివలన అధికారము పొందబడిన వారిచేతనైననూ తేదీ 24.01.2024 న బుధవారం ఉదయం 10.30 గం॥లకు ప్రారంభించబడి బహిరంగ వేలం నిర్వహించబడును. అవసరమైనచో ఆ తరువాత దినములయందు బహిరంగ వేలము కొనసాగును.

వ. సం.	వేలం వేయబడు గుత్తలు	కాలపరిమితి	నెలసరి అద్దె	చెల్లించవలసిన ధరావత్తు	రిజిస్ట్రేషన్ ఫీజులు	సాల్వెన్సీ సర్టిఫికేట్ మొత్తం
1	మార్కెట్ ఫీజు వసూలు చేసుకొనుటకు మరియు పురపాలక సంఘ ఆవరణలోని వీధులలోని అమ్ముజూపే వస్తువులపై ఫీజు వసూలు చేసుకొనుట	తేదీ. 01.04.2024 నుండి తేదీ. 31.03.2025 వరకు	హెచ్చు పాట	రూ.3,00,000/- మిగిలిన ధరావత్తు పాట అనంతరం తక్షణమే చెల్లించవలెను	పాట మొత్తముపై రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ వారి నిబంధనలు ప్రకారం ఫీజు చెల్లించవలెను	రూ. 10,00,000/-
2	మేకలు, గొర్రెలు, వధశాలలో ఫీజు వసూలు చేసుకొనుటకు	తేది.01.04.2024 నుండి తేది.31.03.2025 వరకు	హెచ్చు పాట	రూ.10,000/-	పాట మొత్తముపై రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ వారి నిబంధనలు ప్రకారం ఫీజు చెల్లించవలెను	రూ. 50,000/-

వ. సం.	వివరములు	కాలపరిమితి	నెలసరి అద్దె	చెల్లించవలసిన ధరావత్తు	దాఖలు చేయవలసిన సాల్వెన్సీ	వేలం తేది
1	శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ మార్కెట్ గ్రౌండ్ ఫ్లోర్ నందు గల ఖాళీగా ఉన్న 15 షాపులు సి బ్లాక్ మెట్లు గది (G.F)& C-47 = 02 డీ బ్లాక్ - 67 (G.F) = 01 ఇ & ఎఫ్ బ్లాక్ మెట్లు గది (G.F) = 01 ఓ.ఎస్.-3,4,5,6,7,8,9,10,11,12,15 (GF)=11	లీజుకిచ్చిన తేదీ నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.50,000/-	రూ.5,00,000/-	వేలం తేదీ 24.01.2024 ఉదయం 10.30 గంటల నుండి
	శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ మార్కెట్ మొదటి అంతస్థు నందు గల ఖాళీగా ఉన్న 42 షాప్ రూములకు ఎ బ్లాక్ -01 నుంచి 11&13,15,16 = 14 బి బ్లాక్-22,24,28,29&31,34 = 06 సి బ్లాక్- 43, 44 నుంచి 49 = 06 డి బ్లాక్ -51 నుంచి 61&64 నుంచి 68 = 17 మొత్తం = 58					
	పై షాప్ రూములలో మొదటి అంతస్తు ఎస్.సి (SC) లకు - ఎ బ్లాక్‌లో 13 & 1,3,4,5,6,8,10,11 బి బ్లాక్‌లో షాప్ నెం. 34 & 28, 29 సి బ్లాక్‌లో షాప్ నెం. 48 & 43, 44, 45 డి బ్లాక్‌లో షాప్ నెం. 66, 67 & 51, 52, 57, 61, 64 ఎస్.టి (ST) లకు - ఎ బ్లాక్‌లో షాప్ నెం.16 & 7, 9, 15 బి బ్లాక్‌లో షాప్ నెం. 31 సి బ్లాక్‌లో షాప్ నెం. 49 & 46 డి బ్లాక్‌లో షాప్ నెం. 54, 55, 56 నాయి బ్రాహ్మణులు మరియు రజకులకు ఎ బ్లాక్‌లో షాప్ నెం. 2 బి బ్లాక్‌లో షాప్ నెం. 22 సి బ్లాక్‌లో షాప్ నెం. 47 డి బ్లాక్‌లో షాప్ నెం. 53, 58, 59, 60, 65 వికలాంగుల (P/H) కేటగిరి : గ్రౌండ్ ఫ్లోర్ నందు గల షాప్‌నెం.C మెట్లగది గ్రౌండ్ ఫ్లోర్ నందు గల షాప్‌నెం.D మెట్లగది గ్రౌండ్ ఫ్లోర్ నందు గల షాప్‌నెం.E/F మెట్లగది	లీజుకిచ్చిన తేదీ నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.30,000/-	రూ.3,00,000/-	
2	శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ మార్కెట్ నందు గల E&F బ్లాక్ మొదటి అంతస్థుపై గల ఓపెన్ ఏరియా 40.00x28.00 చ.అ -1, 40.00x28.00 చ.అ.-2	లీజుకిచ్చిన తేదీ నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.1,50,000/-	రూ.10,00,000/-	వేలం తేదీ 24.01.2024 ఉదయం 10.30 గంటల నుండి
3	Opp N.T.R. M.H School వద్దగల షాప్ నెంబర్లు- 17,21,23,24,25,27,28,29 పై షాపురూములలో S.C లకు షాపునెం. 25, 27, 28 = 03 ST లకు షాపునెం. 17, 21 = 02 మొత్తం = 05	లీజుకిచ్చిన తేదీ నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.30,000/-	రూ.5,00,000/-	
4	గాంధీ పార్క్ జంక్షన్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాప్ నెం.22, 23. పై షాపు రూములలో SC కేటగిరికి షాపునెం - 22, రజక/ నాయిబ్రాహ్మణ కేటగిరి షాపు నెం.23 మొత్తం= 02	లీజుకిచ్చిన తేదీ నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.30,000/-	రూ.1,00,000/-	
5	శ్రీ పొట్టి శ్రీరాములు జంక్షన్ వద్ద గల మొదటి అంతస్తు నందు గల ఖాళీగా ఉన్న షాపు రూములకు షాప్ నెం. 01 నుండి 06 మరియు 8 నుండి 10. = 03 పై షాపు రూములలో S.C లకు షాపునెం. 1, 2, 4, 6, 9. ST లకు షాపు నెం. 3, 8 మరియు నాయిబ్రాహ్మణులకు షాపు నెం.5 గలవి మొత్తము = 09	లీజుకిచ్చిన తేదీ నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.30,000/-	రూ.3,00,000/-	
6	శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ మార్కెట్ నాగావళి కృష్ణాలైన్ నందు మొదటి అంతస్థు నందు గల ఖాళీగా ఉన్న 10 షాప్ రూమ్‌లు. పై షాపు రూమ్‌లలో S.C లకు షాప్ నెం.-1, 2, 4, 6 & 8, ST లకు షాప్ నెం.- 3, 7 & 10 మరియు నాయిబ్రాహ్మణులు షాప్ నెం: 9 గలవి		హెచ్చు పాట	రూ.30,000/-	రూ.3,00,000/-	వేలం తేదీ 24.01.2024 ఉదయం 10.30 గంటల నుండి
7	నానుబాల వీధి షాపింగ్ కాంప్లెక్స్ షాపు నెం: 01, 2 & 6 =3 షాపులు పై షాపు రూములలో S.C లకు షాప్ నెం. 6. రజక / నాయి బ్రాహ్మణులకు- షాప్ నెం. 1, వికలాంగులకు షాప్ నెం.02		హెచ్చు పాట	రూ.30,000/-	రూ.3,00,000/-	
8	మేదర వీధి షాపింగ్ కాంప్లెక్స్ నందలి (మొదటి అంతస్తు) షాపు నెం: 1 నుండి 4 & 6 నుండి 10 షాపులు =9 షాపులు S.C కేటగిరి కి షాప్ నెం. 1, 10. S.C కేటగిరి కి షాప్ నెం. 3, 7. P/H కేటగిరి షాప్ నెం.4. రజక / నాయి బ్రాహ్మణులకు షాప్ నెం. 2, 6, 8, 9.	లీజుకిచ్చిన తేదీ నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.30,000/-	రూ.3,00,000/-	
9	7 రోడ్ జంక్షన్ రాజధాని షాపింగ్ కాంప్లెక్స్ నందలి S.T కేటగిరి కి చెందిన షాపునెం.1 =1 షాపులు	లీజుకిచ్చిన తేదీ నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.30,000/-	రూ.3,00,000/-	
10	7 రోడ్ జంక్షన్ భవానీ షాపింగ్ కాంప్లెక్స్ నందలి జనరల్ కేటగిరి షాప్ నెం.9	లీజుకిచ్చిన తేదీ నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.30,000/-	రూ.1,00,000/-	
11	Opp: మునిసిపల్ ఆఫీస్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి స్టాల్ నెం -7,9,10,12 & 13 =05 షాపులు పై షాపురూములలో ఎస్.సి (SC) లకు స్టాల్ నెం.13, ఎస్.టి.(ST) లకు - స్టాల్ నెం-09	లీజుకిచ్చిన తేదీ నుండి 3 సంవత్సరములు	హెచ్చు పాట	రూ.60,000/-	రూ.10,00,000/-	

షరతులు: 1) టెండర్ కం వేలం పాటలో పాల్గొనదలచినవారు వేలం పాట మొదలు పెట్టేముందర డిపాజిట్ చెల్లించి తేదీ 23.01.2024 తారీఖు సాయంత్రం గం॥ 5.00 లోపు పొందిన సాల్వేన్సి సర్టిఫికేట్‌తో పాటు ఒరిజినల్ ఇ.సి దాఖలు చేసి వేలం పాటలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది. 2) ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No.56, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ (J1) తేది 05.02.2011 నకు లోబడి షరతులు వర్తించును. 3) నగర పాలక సంస్థనకు చెందిన ఖాళీగా ఉన్న షాపులు పూర్తి వివరముల కొరకు కార్యాలయ పనిచేయు వేళలో రెవెన్యూ సెక్షన్‌ను సంప్రదించగలరు.

సం/- **కమిషనర్,** శ్రీకాకుళం నగరపాలక సంస్థ

జ్ఞాపకాల బడిలో..!



పాతపట్నం: కొరసవాడ హైస్కూల్‌లో 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల కలయిక



మెళియాపుట్టి: పెద్దలక్ష్మీపురం జెడ్పీ హైస్కూల్(1999-2004) బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కవిటి: ముత్యాలపేటలో 2006 టెన్త్ బ్యాచ్ అపూర్వ కలయిక



కవిటి: బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990 టెన్త్ బ్యాచ్ ఆత్మీయ కలయిక



వజ్రపుకొత్తూరు: గోవిందపురం ఉన్నత పాఠశాలలో 1988-89 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పూర్వ విద్యార్థులు ఒకే వేదికపైకి వచ్చారు. పండగ సందర్భంగా స్వగ్రామాలకు వచ్చిన వారంతా తాము చదివిన పాఠశాల వద్దకు చేరి సందడి చేశారు. ఆనాటి జ్ఞాపకాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పాదపూజ చేసి జ్ఞాపికలు అందించి సత్కరించారు.

– సాక్షి నెట్‌వర్క్

క్లీన్ అవార్డు స్వీకరణ



అవార్డు అందుకుంటున్న రవికుమార్

ఆమదాలవలస : ఉత్త మ పరిశుభ్రతా స్టేషన్ గా శ్రీకాకుళం రోడ్(ఆమదాలవలస) రైల్వేస్టేషన్ ఎంపికైంది. ఈ నేపథ్యంలో బుధవా రం భువనేశ్వర్‌లో జరిగిన కార్యక్రమంలో ఈస్ట్‌కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ మనోజ్ శర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు స్టేషన్‌మాస్టర్ ఎం.రవికుమార్ తెలిపారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ఎచ్చెర్ల క్యాంపస్: మద్యం తాగుతున్నందుకు కుటుంబ సభ్యులు మందలించడంతో మనస్థాపానికి గురైన ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎచ్చెర్ల మండలం అరిణాంఅక్కివలస గ్రామానికి చెందిన పెంట్రోతు రామారావు (50) మద్యానికి బానిసయ్యాడు. ఈ విషయమై కుటుంబ సభ్యులు మందలించటంతో మంగళవారం మధ్యాహ్నం మద్యంలో కలుపు నియంత్రణ మందు కలిపి తాగాడు. అపస్మారక స్మితికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు వెంటనే 108 వాహనంలో శ్రీకాకుళం రిమ్స్‌లో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం చేయించి అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

రైలు నుంచి జారిపడి సారవకోట వాసి మృతి



మృతి చెందిన వెంకట నాగేశ్వరరావు

తిరువళ్లూరు: రైలు నుంచి దిగుతూ తీవ్రంగా గాయపడి ఓ వ్యక్తి మృతి చెందారు. ఈ ప్రమాదం తమిళనాడు రాష్ట్రం తిరువళ్లూరు జిల్లా పుట్లూరులో బుధవారం జరిగింది. వివరాలు.. శ్రీకాకుళం జిల్లా సారవకోటకు చెందిన బోయిన వేంకటనాగేశ్వరరావు(49) బుధవారం తిరుత్తణి నుంచి చెన్నైకు రైలులో బయలుదేరాడు. పుట్లూరు స్టేషన్ వద్ద ప్లాట్‌ఫామ్‌పై రైలు ఆగకముందే దిగడానికి యత్నించి జారిపడ్డాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న తిరువళ్లూరు రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వెంకటనాగేశ్వరరావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరువళ్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ పంచనామ పూర్తి చేసిన తరువాత బంధువులకు అప్పగించనున్నట్లు అధికారులు ప్రకటించారు.

టెక్కలిలో ఉద్రిక్తత



నిరసన వ్యక్తం చేస్తున్న ఆదిఆంధ్ర వీధి వాసులు

టెక్కలి రూరల్: మేజర్ పంచాయతీ టెక్కలి పరిధిని ఆదిఆంధ్ర వీధివాసులు బుధవారం రాత్రి పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... డీఎస్పీ బాలచంద్ర రెడ్డి, సీఐ చంద్రమౌళి, నందిగాం, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, టెక్కలి ఎస్ఐలు, ఎస్ఐ-2 లు సిబ్బందితో కలిసి ఆదిఆంధ్ర వీధి లో తనిఖీలకు వెళ్లారు. దీంతో స్థానికులు ఒక్కసారిగా చుట్టుముట్టి ప్రతిసారి తమవీధిలో పోలీసులు వచ్చి తనిఖీలు చేయడం తగదంటూ ఆందోళనకు దిగారు. తాము దొంగల్లా కనిపిస్తున్నామా అంటూ గొడవ చేశారు. అనంతరం ర్యాలీగా వచ్చి బైరివీధి జంక్షన్ వద్ద బైఠాయించారు. అక్కడి నుంచి పోలీస్ స్టేషన్‌కు నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయమై డీఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణలో భాగంగానే తనిఖీలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

నేడు సామాజిక సమత సంకల్ప సమావేశం

శ్రీకాకుళం పాతబస్టాండ్: విజయవాడలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా గురువారం ఉదయం 10 గంటలకు శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం వద్ద మానవహారం, మధ్యాహ్నం 3.30 గంటలకు అంబేడ్కర్ ఆడిటోరియంలో సామాజిక సమతా సంకల్పం సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

పాఠశాలలో ఫర్నిచర్ దగ్ధం

టెక్కలి రూరల్: టెక్కలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అగ్ని ప్రమాదం జరగడంతో ఫర్నిచర్ దగ్ధమైంది. బుధవారం ఉదయం జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. టెక్కలి పాతబస్టాండ్ వద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కార్యాలయం వెనుక భాగాన ఓ గదిలో బుధవారం ఉదయం మంటలు చెలరేగాయి. దట్టమైన పొగలు, మంటలు వ్యాపించడంతో స్థానికులు గుర్తించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అప్పటికే పుస్తకాలు, పాత ఫర్నిచర్, బీరువాలు, కుర్చీలు కాలిపోయాయి. ఇక్కడ కొందరు ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుండేవారు. ఈ ప్రమాదం వారిపనేనని స్థానికులు చెబుతున్నారు.

ప్రతిపక్షాల తీరు హాస్యాస్పదం



ప్రొఫెసర్ లజపతిరాయ్

వజ్రపుకొత్తూరు రూరల్: వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం భవిష్యత్‌లో ప్రాంతీయ అసమానతలు తలెత్తకుండా ముందు చూపుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న విశాఖ రాజధాని నిర్ణయం పట్ల ప్రతిపక్షాలు తీరు హాస్యాస్పదంగా ఉందని నాన్ పొలిటికల్ జేఏసీ చైర్మన్ హనుమంతు లజపతిరాయ్ అన్నారు. వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లిలో బుధవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ విశాఖ రాజధాని విషయంలో ప్రతిపక్షాలు ప్రతిబంధకాలు సృష్టిస్తూ ఉత్తరాంధ్ర అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదన్నారు. 75 ఏళ్లగా వెనుకబాటుకు గురైన ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం జగన్‌మోహన్‌రెడ్డి మంచి ఆలోచనతో విశాఖను పరిపాలన రాజధాని ప్రకటించడాన్ని పార్టీలకు అతీతంగా అందరూ స్వాగతించాలని కోరారు. యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. ప్రతిపక్షాలు సృష్టిస్తున్న న్యాయపరమైన అడ్డంకులను అధిగమించి విశాఖను పరిపాలన రాజధానిగా చూస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు.

ఇన్‌చార్జి కలెక్టర్‌గా నవీన్

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ ఈ నెల 21 వరకు సెలవులో ఉన్నందున అప్పటి వరకు ఇన్‌చార్జిగా కలెక్టర్‌గా ఎం. నవీన్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు.

రాష్ట్ర అండర్-14 క్రికెట్ జట్టులో టెక్కలి క్రీడాకారుడు



క్రాంతికుమార్‌రెడ్డి

టెక్కలి: రాష్ట్రస్థాయి అండర్-14 క్రికెట్ జట్టుకు టెక్కలికి చెందిన వాకాడ క్రాంతికుమార్‌రెడ్డి ఎంపికయ్యాడు. స్థానిక భవానీనగర్‌కు చెందిన వాకాడ శేఖర్, జానకి దంపతుల కుమారుడు క్రాంతి కుమార్‌రెడ్డి రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపిక కావడం పట్ల పట్టణవాసులు అభినందించారు. ఈ నెలలో గోవాలో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో ఏపీ జట్టులో క్రాంతికుమార్‌రెడ్డి పాల్గొంటాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

108లో ప్రసవం

ఇచ్ఛాపురం రూరల్: కవిటి మండలం కపాసుకుద్ది గ్రామానికి చెందిన కె.మీన నిండు గర్భిణి. బుధవారం వేకువజామున పురిటి నొప్పులు అధికం కావడంతో 108కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన సిబ్బంది హుటాహుటిన ఇచ్ఛాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రసవం కోసం తరలిస్తుండగా, మార్గమధ్యలో ఇచ్ఛాపురం మండలం తిప్పనపుట్టుగ జంక్షన్‌లో పురిటి నొప్పులు తీవ్రతరం అయ్యాయి. ఈఎంటి సీహెచ్ కృష్ణారావు, పైలట్ రాజేంద్ర ప్రసాద్, ఆశా కార్యకర్త జయ చికిత్స చేయడంతో పండంటి మగ బిడ్డను ప్రసవించింది. తల్లీబిడ్డలు క్షేమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం ఇచ్ఛాపురం సామాజిక ఆసుపత్రికి తరలించారు.

పిల్లలకు ఇచ్చే విలువైన ఆస్తి విద్య



వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న వీసీ వెంకటరావు

ఎచ్చెర్ల క్యాంపస్: పాఠశాల విద్య పిల్లలకు ప్రభుత్వం ఇచ్చే ఆస్తి అని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు అన్నారు. వర్సిటీలో ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో పాఠశాల విద్యలో సంస్కరణలు అంశంపై ఒక్క రోజు వర్క్‌షాప్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక పాఠశాల విద్య మరింత బలోపేతమైందని చెప్పారు. డ్రాపౌట్ విద్యార్థులను నియంత్రించి, 14 ఏళ్లలోపు పిల్లలు బడిబాట పట్టేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. అమ్మ ఒడి పథకం ద్వారా ప్రతి తల్లి పిల్లలను పాఠశాలకు పంపిస్తున్నారని చెప్పారు. కేంద్ర శాస్త్రసాంకేతిక శాఖలోని నేషనల్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీనియర్ రీజనల్ మేనేజర్ డాక్టర్ బి.కె.సాహు మాట్లాడుతూ గతంలో నగరాలకు పరిమితమైన ప్రగతి ప్రస్తుతం గ్రామాల్లోనూ కనిపిస్తోందన్నారు. నూతన విద్యా విధానం అమలు ఫలితాలు ఉత్తమ మానవ వనరులను తీర్చిదిద్దేందుకు దోహదపడతాయని చెప్పారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE, PRL.DISTRICT AND SESSIONS JUDGE CUM FAMILY COURT: MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI

F.C.O.P 862 OF 2022
Between: Smt. Bammidi Rupa@Lakhinana Rupa ......Petitioner
AND
Sri. Bammidi Ravi ..Respondent
To,
Bammidi Ravi, S/o Late B. Narayana, aged about 44 years, Occ: Pvt. Employee, R/o. H.No. 1-84, Lakshmipuram Village, PaLasa Post, Srikakulam District, Andhra Pradesh-532 221.

NOTICE

Please take notice that the above said F.C.O.P NO. 862 OF 2022 filed by the petitioner against Respondent for Dissolution of marriage on the grounds of Cruelty and Desertion in the above case for your notice, the same is posted on 31-01-2024 for your appearance before the Hon'ble court at 10.30 A.M. That if you failed to appear on 31-01-2024 at 10.30 A.M. before the above said court, then the matter will be decided in your absence, as per law.

// BY COURT ORDER //
Maha Lakshmi Legal Solutions,
Dr. P. Y. Rayudu Advocate
O/O. 3-14-117, Flat No C6,
Sai Sunanda Towers, Rd. 2,
Pattabhipuram, Guntur-522006.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ టైప్ 10th, One Sitting Inter, B.A, Degree, PG, BBA, BCA, MBA, MCA, Diploma, B.Tech, M.Tech, D.Pharma, B.Pharma, B.SC (Arg), B.SC (Nursing), BEd, BL, Ph.D Eligible for All Govt Jobs, Futhier Studies and Abroad. Ph: 83417 74299 [V. 796971]

ONE SITTING
■ **One Sitting,** 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc, MBA, BBA, BCA, B.Tech, Diploma, Agriculture, Pharmacy, Nursing (for dropouts / backlogs) from UGC recognised universities. Exams in February / March. Cont : 73383 76874 [R.306]

PLOT FOR SALE
■ విజయనగరం భోగాపురంలో **VMRDA** అప్రూవ్ **Plots** అమ్మకంనకు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకులోన్ సదుపాయం కలదు. సంప్రదించండి : 89786 05566 [V-797158]

BUSINESS OFFER
■ ద్వారకాఎంటర్‌ప్రైజెస్:పేపర్‌ప్లేట్స్ & LEDమిషన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 9310515624, 8800496710 [G-1427]

WANTED
■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ **9177736926.** [M-1167599]

■ కన్సల్టెన్సీ కాదుVIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీ/పురుషులు ఆయా,నర్సులు, వంట చేయువారు,RMP &డాక్టర్స్ కావలెను. జీ: 15000-40000,ఫ్రీరూం+భోజనం.HYD.7995365999. [HA-1107]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024 / 9640400073 [HA-1109]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.